వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

గోపాల్‌పేట, ఏప్రిల్ 26: రేవల్లి మండలంలోని చెన్నారంలో శుక్రవారం అభయాంజేయస్వామి ఆలయం వద్ద ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అదేవిధంగా సాయిబాబా, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, జెడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి వేర్వేరుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి, నాయకులు మద్దిలేటి, మల్లయ్య, పెద్దరాములు, వెంకటరమణ, బతుకయ్య, శ్రీను, మధు, మహేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

అలాగే పెద్దమందడి మండలంలోని బలిజపల్లి ఎర్రగట్టు తండాలో శుక్రవారం నిర్వహించిన ఆంజనేయస్వామి ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు.

బాధిత కుటుంబానికి ఆల పరామర్శ

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, ఏప్రిల్ 26: కొత్తకోట పట్టణానికి చెందిన మహబూబ్‌నగర్ జిల్లా పార్లమెంట్ స్థాయి టీడీపీ మహిళా అధ్యక్షురాలిగా పనిచేసి ప్రస్తుతం బీఆర్ఎస్ నాయకురాలు సుధారెడ్డి ఆకస్మికంగా మృతిచెందారు. శుక్రవారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ఆమె భర్త మధుసూదన్‌రెడ్డిని పరామర్శించారు. ఆయన వెంట జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ప్రశాంత్, బాలమణెమ్మ ఉన్నారు.

వడ్లను వెంటనే కొనాలి

తెల్లరాళ్లపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన సీపీఐ నాయకులు

పాన్‌గల్, ఏప్రిల్ 26: మండలంలోని వివిధ గ్రామాల్లో వరికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సీపీఐ కౌన్సిల్ సభ్యుడు బాలస్వామి, మండల కార్యదర్శి కుర్మయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని తెల్లరాళ్లపల్లిలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో సింగిల్‌విండోతో పాటు ప్రతి గ్రామంలో ఐకేపీ కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోళ్లు జరిగేవని, ఈ ఏడాది ఎవరు కొంటారో స్పష్టత లేక రైతులకు దిక్కుతోచడం లేదన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వెంటనే ధాన్యం కొనుగోలు చేసేలా అధికారులను ఆదేశించాలని, పట్టించుకోకుండా ఆలస్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే కొనుగోలు ప్రారంభించకుంటే ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులతో కలిసి ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎర్రకుంట రాములు, బీరయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

దవాఖానను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

దవాఖానను తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో చంద్రమోహన్

కొత్తకోట, ఏప్రిల్ 26: పట్టణంలోని రాహుల్ మల్టీస్పెషాలిటీ దవాఖానను డీఎంహెచ్‌వో చంద్రమోహన్ శుక్రవారం తనిఖీ చేశారు. అనంతరం వైద్యులతో సమీక్ష నిర్వహించి నార్మల్ డెవలరీ, గర్భిణులకు యోగాచేయడం, నేచురల్ ఫుడ్, ఉపవాసం ద్వారా సాధారణ ప్రసవాలకు సహాయ పడుతాయన్నారు. వారానికి ఒకసారి యోగా శిక్షకుడు, సిబ్బందిని ఏర్పాటు చేయమని ఆదేశించారు. దవాఖానలో మొత్తం 105 కాన్పులు నిర్వహించగా 80 సిజేరియన్, 25 శస్త్ర చికిత్స ద్వారా కాన్పులు చేసినట్లు వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ హరిన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

రెండోరోజు ప్రశాంతంగా..

గద్వాలటౌన్, ఏప్రిల్ 26: జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ పరీక్షలు రెండోరోజు ప్రశాంతంగా సాగాయి. పదోతరగతి, ఇంటర్ పరీక్షలను అయిదు కేంద్రాల్లో నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన పదో తరగతి పరీక్షలకు 559మంది హాజరవ్వాల్సి ఉండగా 58మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 501మంది పరీక్షలకు హాజరయ్యారు. అలాగే ఇంటర్ పరీక్షలకు 747 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 70మంది గైర్హాజరు కాగా 677 మంది హాజరయ్యారు. కేంద్రాలను డీఈవో ఇందిర పర్యటించి పరీక్షా విధానాన్ని పర్యవేక్షించారు.

అలంపూరు జోగుళాంబఆ లయాలనుశుక్రవారం మాజీడి జీపీది నేశ్‌రెడ్డి దంపతులు, మహబూబ్‌నగర్‌కా ంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లావం శీధర్‌రెడ్డిద ంపతులు వేర్వేరుస ందర్భాల్లోద ర్శించుకున్నారు. – అలంపూర్, ఏప్రిల్ 26

గద్వాల్ టౌన్‌లో తేది: 27-04-2024
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు
ఆఫీస్ అద్దెకు కావలెను
2400 వందల స్క్వాయర్ ఫీట్ కలిగి, పార్కింగ్, నీటి సౌకర్యం ఉండవలెను
ఆసక్తి గల వారెవరైన 15 రోజులలో, గద్వాల్ టౌన్‌లో భవనం కల్గి ఉంటే వివరాలకు: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ గద్వాల్ బ్రాంచ్ మేనేజర్ గారిని సంప్రదించగలరు. సెల్: 9440903948

అమలుకాని హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

- నాగర్‌కర్నూల్ ఎంపీ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్
- ముమ్మరంగా ఎంపీ ఎన్నికల ప్రచారం

పాన్‌గల్, ఏప్రిల్ 26: అమలు కాని, మోసపూరిత హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు మరోసారి మోసపోకుండా ఆపార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డితో కలిసి మండల కేంద్రంలో రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కార్ వైఫల్యాలను ఇంటింటా ప్రజలకు వివరించాలని కోరారు. బీఆర్ఎస్ సర్కార్ అధికారంలో ఉన్నంతకాలం రాష్ట్రం సుభిక్షంగా ఉన్నదని, కాంగ్రెస్ వస్తూ, వస్తూనే కరువు తీసుకొచ్చిందన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25వేల నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రూ.15వేలు, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఇంటికి ఇద్దరు మహిళలకు రూ.2,500 ఇస్తామని చెప్పి ఇప్పుడేమో మాట మారుస్తూ, కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌ను ఓడించి తప్పు చేశామని ప్రజలు, రైతులు ఇప్పుడు బాధ పడుతున్నారన్నారు. ప్రజలకు బీజేపీ చేసిందేమీ లేదని, పేదల నడ్డి విరుస్తూ కార్పొరేట్ కంపెనీలకు వత్తాసు పలికిందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు మళ్లీ ఓట్లు వేస్తే, మనం చీకట్లోకి వెళ్లాల్సిందేనని పేర్కొన్నారు. ఆయా పార్టీలకు ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. అన్నివర్గాల ప్రజలు గుర్రుగా ఉన్నారన్నారు. సమిష్టికృషితో స్థానికుడు బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ ఆంజనేయగౌడ్, ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి అభిలాశ్‌రావు, నాయకులు వెంకటయ్య నాయుడు, రవికుమార్, చంద్రశేఖర్‌నాయక్, వీరసాగర్, రాంచందర్ యాదవ్, రాజేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి : పుర చైర్‌పర్సన్

పెబ్బేరు, ఏప్రిల్ 26: నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానానికి బీఆర్ఎస్ తరపున పోటీ పడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని పెబ్బేరు మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ కోరారు. శుక్రవారం ఆమె అంబేద్కర్‌నగర్‌లో ఇంటింటికీ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మందాపురం రాములు, బీఆర్ఎస్ నాయకుడు సాయినాథ్ పాల్గొన్నారు.

భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 26 : నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ సమన్వయకర్త నందిమల్ల అశోక్, జెడ్పీటీసీ సామ్యానాయక్ ఓటర్లను కోరారు. శుక్రవారం మండలంలోని రుక్కన్నపల్లిలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మన్నెంగౌడ్, సర్పంచ్ నార్యానాయక్, కృష్ణ, గోపాల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ఊర్లల్లో అంధకారం

వనపర్తి, ఏప్రిల్ 26: కాంగ్రెస్ పాలనలో ఊళ్లల్లో కరెంటు ఉండదు, చెరువులు, బావుల్లో నీళ్లు లేవు, యువతకు ఉపాధి లేదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ఎద్దేవా చేశారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ నాయకులతో కలిసి మండలంలోని కిష్టగిరిలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతున్నాయని, రోత కూతలు, ఒట్టి మాటలతో తుపాకి రాముడులా వ్యవహరిస్తున్నాడన్నారు. కార్యక్రమంలో బ బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

పాన్‌గల్‌లో రోడ్డు షోలో మాట్లాడుతున్నపా ర్లమెంట్‌అభ ్యర్థి ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి

వనపర్తి : కిష్టగిరిలో ఇంటింటి ప్రచారం చేస్తున్నబీఆ ర్ఎస్‌నా యకులు

పెబ్బేరులో ప్రచారం చేస్తున్నచైర్ పర్సన్‌కరు ణశ్రీ

ఖిల్లాఘనపురంలో ఉపాధి కూలీలను అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అభ్యర్థుల ఖర్చుపై నిఘాపెట్టాలి

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు సౌరభ్

వనపర్తి, ఏప్రిల్ 26: పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులపై డేగ కన్ను పెట్టి ఉంచాలని నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ వ్యయ పరిశీలకుడు సౌరభ్ ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఐడీవోసీలో ఏర్పాటు చేసిన సమీకృత కంట్రోల్ రూమ్, వ్యయ మదింపు అధికారి చాంబర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానటరింగ్ కమిటీ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్‌తో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సివిజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు, 1950 ద్వారా వచ్చిన ఫిర్యాదులు వాటిని పరిష్కరించిన నివేదికలు పరిశీలించాలన్నారు. జిల్లాలో పనిచేస్తున్న ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాల పనితీరు, ఇప్పటి వరకు జప్తు చేసిన వివరాలు, వీడియో పరిశీలకుల నివేదికను పరిశీలించాలన్నారు. అభ్యర్థులు, పార్టీ తరపున ప్రచార నిమిత్తం సభలు, సమావేశాలు, ర్యాలీల్లో ఉపయోగించిన వస్తువులు, వాటి ఖర్చు వివరాలను పరిశీలించారు. మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం, పేయిడ్ న్యూస్, సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారం వాటి ఖర్చు వివరాలను అడిగి తెలుసులుకున్నారు. అన్నిబృందాలు సమన్వయంతో పనిచేస్తూ అభ్యర్థులు ఆయా మార్గాల ద్వారా చేస్తున్న ప్రచార వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని ఖర్చులను పక్కగా వారిఖాతాలో జమ చేయాలని సూచించారు. అదేవిధంగా జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ మాట్లాడుతూ.. జిల్లా లో ఆయా అభ్యర్థులు, పార్టీలు, స్టార్ క్యాంపెయినర్ల ద్వారా చేస్తున్న ప్రచారంపై పూర్తిస్థాయిలో నిఘా పెట్టామన్నారు. వారు వాడుతున్న వాహనాలు, ఇతర ప్రచార సామగ్రిని వీడియో తీయించి ప్రచారానికి సంబంధించిన ప్రతి ఖర్చును ఎన్నికల వ్యయంగా నమోదు చేసినట్లు తెలియజేశారు. సమీకృత కంట్రోల్ రూం ద్వారా ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలను పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నట్లు వ్యయ పరిశీలకులను విశదీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, ఏవో భానుప్రకాశ్, సీ సెక్షన్ తాసీల్దార్ కిషన్‌నాయక్, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఉన్నారు.

ఎన్నికలవ్యయని వేదికలనుప రిశీలిస్తున్నవ్యయప రిశీలకుడుసౌర భ్

రైలుకింద పడి గుర్తు తెలియని యువకుడి ఆత్మహత్య

మానవపాడు, ఏప్రిల్ 26 : రైలుకింద పడి గుర్తు తెలియని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని గురువారం సాయంత్రం చోటుచేసుకున్నది. హెడ్‌కానిస్టేబుల్ రామకృష్ణ వివరాల ప్రకారం.. జోగుళాంబ హాల్ట్ సమీపంలో గుర్తుతెలియని యువకుడు (30) కర్నూలు నుంచి సికింద్రాబాద్‌కు వెళ్లే తుంగభద్ర రైలుకింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. 5.6అంగుళాల ఎత్తు, చాక్లెట్ కలర్ షర్టు, బూడిదరంగు జీన్స్ ప్యాంట్, కుడిచేతిపై అమ్మ అని తెలుగులో పచ్చబొట్టు ఉందని, రెడ్‌మీ మొబైల్, చేతిగడియారం పగిలిపోయాయని మెడలో రోల్డ్‌గోల్డ్ చైన్ తెగిపోయిందని తెలిపారు. మృతుని ఆనవాల్లు తెలిసిన వారు గద్వాల రైల్వే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఉండవెల్లి ఏప్రిల్ 26 : చెట్టుకు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాలు మండలంలోని చిన్న ఆముదాలపాడుకు చెందిన అడ్డాకుల శ్రీను (51)ఏప్రిల్ 20న ఉండవెల్లి నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్న చెట్టును ఢీకొన్నాడు. తీవ్రగాయాలు కావడంతో కర్నూలు ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కూమారులు భార్య ఉన్నారు. భార్య రంగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెండ్లి కూతురుకు పుస్తెమెట్టెలు

కొత్తకోట, ఏప్రిల్ 26: పట్టణంలోని 10వ వార్డుకు చెందిన శిరీష తల్లిదండ్రులను కోల్పోయింది. శిరీష వివాహం శుక్రవారం నిర్వహిస్తుండగా.. బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు ప్రసన్నలక్ష్మి బంగారయ్య దంపతులు పుస్తెమెట్టెలు తయారు చేయించి అందజేశారు. వీటితోపాటు పట్టుచీర అందజేశారు.

రూ.1.79 లక్షలు పట్టివేత

ఉండవెల్లి, ఏప్రిల్ 26 : మండలంలోని పుల్లూరు టోల్‌గేట్ వద్ద ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్‌లో ఎస్ఎఫ్‌టీ అధికారులు తనిఖీల్లో రూ.లక్ష 79వేల 500 పట్టుకున్నారు. చెక్‌పోస్ట్ అధికారులు తెలిపిన వివరాలు బెంగుళూరుకు చెందిన కె.శ్రీనివాసులు కేఏ 34ఎన్ 5493 నెంబర్ కారులో హైదరాబాద్ వైపు వెళ్తుండగా వాహన తనిఖీల్లో నగదు ఉన్నట్లు గుర్తించారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో జిల్లా గ్రీవెన్స్ అధికారులకు అప్పగించినట్లు అధికారులు పేర్కొన్నారు.

అత్యవసర నెంబర్లపై అవగాహన

ధరూరు, ఏప్రిల్ 26: ప్రతిఒక్కరూ పోలీసు అత్యవసర సేవలందించే టోల్‌ఫ్రీ నెంబర్లు 100డయల్, 1930 డయల్స్‌పై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై విజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని రేవులపల్లిలో శుక్రవారం పోలీసు సేవలు, చట్ట వ్యతిరేక సామాజిక దురాచారాలు, మత్తు పానీయాలు, సామాజిక అనర్థాలపై ఎలాంటి కేసులు నమోదవుతాయో ప్రజలకు వివరించారు.

గణితశాస్త్ర ప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజన్

నివాళులర్పిస్తున్న టీజేఏసీ నాయకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 26: గణితశాస్త్రంలో ప్రసిద్ధుడు శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ అని ప్రజా వాగ్గేయకారుడు రాజారాం ప్రకాశ్ అన్నారు. శుక్రవారం సీవీ రామన్ వర్ధంతిని జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో టీజేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏసీ నేతలు మాట్లాడుతూ.. గణితంలో కొత్త సూత్రాలను నేర్పిన రామానుజన్ మానవ లోకానికి కొత్త అంశాలను పరిచయం చేసి చరిత్రలో నిలిచిపోయారన్నారు. భారత ప్రభుత్వం రామానుజన్ గణితానికి చేసిన సేవలను గుర్తించి అతని పేరున తపాలాబిళ్లలపై ముద్రించడంతోపాటు 125వ జయంతి సందర్భంగా 2012 సంవత్సరాన్ని గణిత సంవత్సరంగా ప్రకటించిందన్నారు. అన్వేషణలో అద్భుతాలు సృష్టించవచ్చని, ప్రతి విద్యార్థి గణితంపై ఆసక్తి పెంచుకోవాలని నిత్య సాధనతో గణితాన్ని సులభతరం చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజాచారి, టీజేఏసీ నాయకులు నాగరాజు, చంద్రశేఖర్‌నాయక్, రాంబాబు, ఈశ్వర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

ధాన్యంసే కరణలోఇ బ్బందులుండొద్దు

- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

గద్వాల, ఏప్రిల్ 26 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వరి ధాన్యాన్ని సేకరించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం గద్వాల, ఇటిక్యాల మండలాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులు నాణ్యతతో కూడిన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర చెల్లించనున్నట్లు తెలిపారు. కొనుగోళ్లను వేగవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్న దృష్ట్యా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్లు ఏర్పాటు చేయడంతోపాటు తాగునీటి సౌకర్యాలు కల్పించాలని ఏపీఎం, సీసీలకు ఆదేశించారు. ఆయన వెంట వ్యవసాయశాఖ అధికారి గోవింద్‌నాయక్, డీఆర్డీవో నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్నిప రిశీలిస్తున్నఅద నపుకలె క్టర్‌వెం కటేశ్వర్లు

పనికితగిన వేతనం వచ్చేలా చూడాలి

- డీఆర్డీవో నర్సింగరావు

గద్వాల, ఏప్రిల్ 26: ఉపాధి పనికి వచ్చే కూలీలకు పనికితగిన వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో నర్సింగరావు ఉపాధి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గుర్రంగడ్డలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్డీవో ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. అధికారులు పనిదినాలను కల్పిస్తున్నారాఅని అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి పనికల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఉదయం పూటనే కూలీలతో పనులు చేయించాలని సూచించారు. కూలీలకు తాగునీటి సౌకర్యంతోపాటు షెడ్‌నెట్ , ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉం డేలా చర్యలు తీసుకోవాలని వారు సూచించారు.

కృష్ణస్వామి ఆలయంలో హుండీ చోరీ

మల్దకల్, ఏప్రిల్ 26: మండలంలోని సద్దలోనిపల్లిలో వెలసిన కృష్ణస్వామి ఆలయంలో పట్టపగలే 2గంటల ప్రాంతంలో హుండీచోరీకి గురైంది. గ్రామస్తుల వివరాల మేరకు.. ఆలయంలో భక్తుల కానుకలు సమర్పించడానికి రెండు హుండీలను ఏర్పాటుచేశారు. దొంగలు రెండు హుండీలను పగులగొట్టి రూ.2లక్షలవరకు నగదును అపహరించారు. గ్రామం నడిబొడ్డులోని ఆలయంలో మధ్యాహ్నం దొంగలుపడడం విచిత్రంగా ఉందన్నారు. పూజారి ఉదయం ఆలయంలో పూజలు చేసిన ఆనంతరం సొంత గ్రామమైన అమరవాయికి చేరుకున్న తర్వాత చోరీ జరిగింది. . అలాగే సీసీ కెమెరాలు ఉన్నా పనిచేయడం లేదన్నారు. విషయంపై ఆలయ చైర్మన్, కమిటీ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై సురేశ్‌గౌడ్ ఆలయానికి చేరుకొని ఘటనాస్థలాన్ని పరిశీలించారు. అయితే మండలంలో ఆలయాలను దొంగలు టార్గెట్ చేయడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఇప్పటికే మండలంలోని మల్దకల్‌లోని శేషదాస నిలయం, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం, చింతలమునిస్వామి ఆలయం, అమరవాయిలో చింతలమునిస్వామి ఆలయం, తాటికుంట ఆంజనేయస్వామి ఆలయం, ప్రస్తుతం సద్దలోనిపల్లి ఆలయంలో చోరీ చోటుచేసుకున్నది. పోలీసులు రాత్రిళ్లు గస్తీ కాయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా దొంగలను పట్టుకోవాలని కోరుతున్నారు.

కేసీఆర్ రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ నేతలు

కనిమెట్టను ంచిత రలివెళ్తున్నబీఆ ర్ఎస్‌నే తలు

కొత్తకోట, ఏప్రిల్ 26: మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి గులాబీ బాస్ కేసీఆర్ మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించే రోడ్‌షోలో పాల్గొనేందుకు బీఆర్ఎస్ నేతలు పట్టణంతోపాటు మండలంలోని వివిధ గ్రామాల నుంచి వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. వెళ్లిన వారిలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, ఎంపీపీ గుంతమౌనిక, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, రాములుయాదవ్ ఉన్నారు.

కేసీఆర్ ప్రచార సభకు తరలిరావాలి

గోపాల్‌పేట, ఏప్రిల్ 26: బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ తరపున ప్రచారం చేసేందుకు శనివారం సాయంత్రం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాగర్‌కర్నూల్‌లో నిర్వహించనున్న రోడ్‌షో పార్టీశ్రేణులు భారీగా తరలిరావాలని జెడ్పీటీసీ భీమయ్య పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో శుక్రవారం పార్టీశ్రేణులతో మాట్లాడారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు ఎండీ ఖాజ పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కేటీదొడ్డి, ఏప్రిల్ 26: అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌పై కేటీదొడ్డి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై శ్రీనివాస్‌రావు కథనం ప్రకారం.. ఇర్కిచేడు శివారులో శుక్రవారం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఓ ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేయగా అందులో ఇసుక ఉండడంతో ట్రాక్టర్ యజమానిని విచారించగా కర్ణాటకలోని యాపల్‌దిన్నె నుంచి ఇర్కిచేడుకు ఇసుకను తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో ట్రాక్టర్, ఓనర్ నర్సప్పపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

మద్యం పట్టివేత

అమరచింత, ఏప్రిల్ 26: మండలంలోని మస్తీపూర్ క్రాస్‌రోడ్డులో ఎన్నికల విధుల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక కారులో 25 బాటిళ్ల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు.

సదస్సును జయప్రదం చేయాలి

వీపనగండ్ల , ఏప్రిల్ 26 : హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో శనివారం మాదిగ విద్యార్థుల సదస్సును జయప్రదం చేయాలని ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పరశురాముడు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలాధ్యక్షుడు కృష్ణఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో శ్రీరామ్ , సంజీవ్ ఉన్నారు.

చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత

మల్దకల్, ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చదువుకొని 5ఏండ్లు